




# మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం


RNI Number
TELTEL/2023/85680








సంపుటి : 3 | సంచిక : 284 | జూన్ 11 గురువారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-

# జ్ఞానం తప్పుదోవ పట్టేనా.... ‘అజ్ఞానకుమారా’!?




## ఫోర్జరీ సంతకాలతో కోట్లు మింగేసిన మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ జ్ఞానకుమార్..!

- ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో ప్రజలకి నీళ్లు అందించే “జ్ఞానం”లేకపాయే..
- సోమనపల్లి పథకంలో కోట్లు ఖర్చు అయిన త్రాగడానికి చుక్క నీరు రాకపాయే ..
- “కంచే చేను మేసె” అన్నట్టుగా వ్యవహరిస్తూ కోట్లు కొల్లగొడుతున్న పెద్ద సారూ..!
- ఓ రిటైర్డు ఉపాధ్యాయుడు ద్వారా ఇతగాడి బాగోతం వెలుగులోకి..
- అక్రమంగా సంపాదించి 30కోట్లు ఖర్చు పెట్టి అయినా మోజుపడ్డ ఈఎన్ సి పదవి పొందాలనుకుంటున్నాడని తన కార్యాలయంలో గుసగుసలు..!నిజంగానే అంత డబ్బు ఎక్కడ నుంచి వచ్చింది అనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.!

**కంచే చేను మేసినట్లేనా...? నీటి పథకాల నిధులపై తీవ్ర ఆరోపణలు!**

**మన దునియా,మంచిర్యాల జిల్లా, చెన్నూరు,సోమనపల్లి:జూన్ 10**

మంచిర్యాల జిల్లా, చెన్నూరు మండలం సోమనపల్లి గ్రామంలో ప్రజలకు తాగునీళ్లు అందించాలని లక్ష్యంగా ప్రారంభించిన ‘సోమనపల్లి మంచినీటి పథకశ్’లో 9 కోట్ల రూపాయల అంచనాలతో 2013లో మంజూరు అయిన ఈ పథకంలో ప్రస్తుత మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ జ్ఞానకుమార్ భారీగా అక్రమాలు చేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జ్ఞానకుమార్ తన క్రింది స్థాయి అధికారులను భయపెడుతూ, తాను చేయబోయే అవినీతికి సహకరించాలని ఒత్తిడికి గురిచేసి, గతంలో పదవీ విరమణ పొందిన క్వాలిటీ కంట్రోల్ అధికారి సంతకం ఫోర్జరీ చేసి 2 కోట్ల రూపాయలు కాజేసినట్లు తెలుస్తోంది. గ్రామంలోని ప్రజలు పథకం ప్రారంభమైనప్పటికీ ఇంతకాలం గడుస్తున్నా చుక్క నీరు కూడా అందకపోవటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయగా ప్రభుత్వ నిధులు మంజూరు చేయబడినప్పటికీ ప్రాజెక్టు పూర్తి చేయకపోవడం, సరిగా పనులు చూపించకపోవడం వంటి అంశాలు ప్రజల్లో నిరాశ మొదలయింది దీంతో సాక్ష్యాలతో వెలికి తీసే అవసరం ఉంది అనే వైఖరి వ్యక్తం చేస్తూ

గత పన్నెండు సంవత్సరాలుగా అవినీతి వ్యతిరేకంగా నిరంతరం పోరాడుతున్న సోమనపల్లికి చెందిన ఓ రిటైర్డు ఉపాధ్యాయుడు సేకరించిన సమాచారం ద్వారా ఇతగాడి బాగోతం బట్టబయలు అయ్యింది. అంతే కాకుండా ఇతగాడిపై గత 8 సంవత్సరాలుగా సూపరిండెంటింగ్ ఇంజనీరుగా, చీఫ్ ఇంజనీర్ గా పని చేస్తూ అనేక అక్రమాలు చేశాడని ఆరోపణలు ఉన్నాయి. సాధారణ జీతం స్థాయికి సంబంధం లేని విలాస జీవితం నడిపించుతున్నాడనీ, అక్రమంగా సంపాదించిన కోట్ల డబ్బును వ్యక్తిగత ఖర్చులకు వాడుకుంటూ విలాస జీవనం గడుపుతున్నాడని

(మిగతా 2వ పేజీలో..)

## యూఎస్ ఆర్మీ హెలికాప్టర్‌ను కూల్చేసిన ఇరాన్.. అమెరికా ప్రతీకార దాడులు..

**మన దునియా,టెహ్రాన్,జూన్ 10**

హోర్ముజ్ జలసంధి సమీపంలో యూఎస్ ఆర్మీకి చెందిన హెలికాప్టర్‌ను ఇరాన్ కూల్చేసిన సంగతి తెలిసిందే. హోర్ముజ్‌లో ఇరాన్ దూకుడును కట్టడి చేసేందుకు అపాచీ హెలికాప్టర్‌లతో పాటు రీపర్ డ్రోన్లు, ఎఫ్/ఏ-18, ఎఫ్-35 ఫైటర్ జెట్స్‌ను యూఎస్ వినియోగిస్తోంది. సోమవారం యూఎస్ ఆర్మీకి చెందిన అపాచీ హెలికాప్టర్‌ను ఇరాన్ కూల్చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ఈ నేపథ్యంలో అమెరికా, ఇరాన్‌పై ప్రతీకార దాడులు

(మిగతా 2వ పేజీలో..)




## సిద్ధాపూర్ రిజర్వాయర్‌కు మరో రూ.200 కోట్లు మంజూరు చేస్తాం: మంత్రి ఉత్తమ్

**మన దునియాని,జామాబాద్ జిల్లా: జూన్ 10**

తెలంగాణ : కాంగ్రెస్ పాలనలో నిర్మించిన ప్రాజెక్టులు పటిష్టంగా నిలబడ్డాయని, కానీ బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు వారి హయాంలోనే కూలిపోయిందని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

(మిగతా 2వ పేజీలో..)



## ఫ్యూచర్ సిటీకి తొలి అడుగు.. కార్యాలయాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్

- హైదరాబాద్‌ను ప్రపంచ ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దుతామని ప్రకటన
- అభివృద్ధిని అడ్డుకుంటున్నారంటూ బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు
- చెరువుల ఆక్రమణలు తొలగించి ‘లేక్ ఎకానమీ’ అభివృద్ధి చేస్తామని వెల్లడి

తెలంగాణాను ప్రపంచ ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘భారత్ ఫ్యూచర్ సిటీ’ ప్రాజెక్టు వాస్తవరూపం దాల్చుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం

(మిగతా 2వ పేజీలో..)



## ప్రధానిగా నెహ్రూ రికార్డును బ్రేక్ చేసిన నరేంద్రమోదీ.. తెలంగాణ బీజేపీ చీఫ్ స్పందన

- సుదీర్ఘకాలం ఎన్నికైన ప్రధానిగా నెహ్రూ రికార్డును అధిగమించిన మోదీ
- నిరంతరాయంగా 4,399 రోజులు ప్రధానిగా సేవలు
- ఇది చారిత్రక మైలురాయి అంటూ రామచంద్రరావు ప్రశంస
- మోదీ పాలనలో దేశం స్వర్ణయుగాన్ని చూస్తోందన్న రామచంద్రరావు
- ప్రధానికి శుభాకాంక్షలు తెలుపుతూ కేంద్ర కేబినెట్ తీర్మానం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత ప్రజాస్వామ్య చరిత్రలో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. అత్యధిక కాలం నిరంతరాయంగా ప్రధాని పదవిలో కొనసాగిన నేతగా జవహర్‌లాల్ నెహ్రూ ే

(మిగతా 3వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## యూఎస్ ఆర్మీ హెలికాప్టర్‌ను కూల్చేసిన ఇరాన్.. అమెరికా ప్రతీకార దాడులు..

(మొదటి పేజీ తరువాయి)

మొదలెట్టింది. మంగళవారం సాయంత్రం యూఎస్ ఎయిర్‌ఫోర్స్, నేవీ దాడులు నిర్వహించాయి. !ఈ మేరకు యూఎస్ సెంట్రల్ కమాండ్ ఎక్స్‌లో బుధవారం తెల్లవారుజామున ఓ పోస్టు పెట్టింది. ఆ పోస్టులో.. 'కమాండర్ ఇన్ చీఫ్ (అధ్యక్షుడి) ఆదేశాల మేరకు యూఎస్ సెంట్రల్ కమాండ్ దళాలు మంగళవారం సాయంత్రం 5 గంటలకు ఇరాన్‌పై ఆత్మరక్షణ దాడులను మొదలెట్టాయి. సోమవారం యూఎస్ ఆర్మీకి చెందిన అపాచీ హెలికాప్టర్‌ను కూల్చివేసినందుకు ప్రతిచర్యగా ఈ దాడులు జరిగాయి. ఇరాన్‌కు అమెరికా ఇచ్చే సరైన సమాధానం ఇదే' అని పేర్కొంది.

అమెరికా మా సంకల్పాన్ని పరీక్షిస్తోంది

అమెరికా ప్రతీకారదాడులపై ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ఎక్స్ వేదికగా బుధవారం తెల్లవారుజామున ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'యుద్ధభూమిలో ఓటములు ఎదురైనప్పటికీ.. అమెరికా మా సంకల్పాన్ని పరీక్షించాలని చూస్తోంది. మా శక్తివంతమైన సాయుధ దళాలు కచ్చితంగా బదులిస్తాయి. మీరు సురక్షితంగా ఉండాలనుకుంటే మా ప్రాంతాన్ని విడిచి వెళ్లిపోండి. చొరబాటుదారులకు ఘోరమైన పరిస్థితులు ఏర్పడినట్లు పర్షియన్ గల్ఫ్ చరిత్రలో ఎన్నో అధ్యాయాలు ఉన్నాయి' అని అన్నారు..

## సిద్ధాపూర్ రిజర్వాయర్‌కు మరో రూ.200 కోట్లు మంజూరు చేస్తాం: మంత్రి ఉత్తమ్

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. బుధవారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన ఆయన జాకోరా, చందూర్ ఎత్తిపోతలను ప్రారంభించి, సిద్ధాపూర్ రిజర్వాయర్‌ను పరిశీలించారు. సిద్ధాపూర్ రిజర్వాయర్‌కు మరో రూ. 200 కోట్లు మంజూరు చేస్తామని, నిజాంసాగర్ ప్రాజెక్టులో పూడికతీత పనులు చేపడతామని, కాలువలను సౌర విద్యుత్ ఉత్పత్తికి వినియోగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## జ్ఞానం తప్పుదోవ పట్టేనా 'అ'జ్ఞానకుమారా..!

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నో రోజులుగా మోజు పడ్డ ఈఎన్ సి పదవి కోసం 30కోట్లు ఖర్చు పెట్టి అయినా తెచ్చుకుంటానని చెప్పుకుంటున్నాడని తన ఆఫీసులో మాటలు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు చుక్క నీరు కూడా అందజేయనటువంటి ఈ పథకం కింద కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ముఖ్య మంత్రిని, ఉన్నతాధికారులను కలిసి ఈ పథకంపై ప్రత్యేక విచారణ బృందం సిట్ లేదా సీఐడీ ద్వారా సమగ్ర విచారణ చేపట్టి అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రిటైర్డు ఉపాధ్యాయుడు కోరినట్టు సమాచారం..ఇట్టి విషయంపై ప్రభుత్వం మరియు ఉన్నత అధికారులు విచారణ జరిపి ఎంతవరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందో వేచి చూడాలి మరి..!

## 2047 వరకు మోదీయే ప్రధానిగా కొనసాగాలి: బండి సంజయ్

భారత రాజకీయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సరికొత్త చరిత్ర సృష్టించారని, దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును బద్దలు కొట్టారని కేంద్ర మంత్రి బండి సంజయ్ కొనియాడారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. ప్రస్తుతం భారతదేశంలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన అరుదైన రికార్డు మోదీ పేరిట లిఖించబడిందని హర్షం వ్యక్తం చేశారు."రాబోయే 2047 సంవత్సరం వరకూ నరేంద్ర మోదీయే దేశ ప్రధానిగా కొనసాగాలి. ఆయన తీసుకుంటున్న విప్లవాత్మక నిర్ణయాల వల్ల ప్రపంచ దేశాల ముందు భారతదేశ కీర్తి ప్రతిష్టలు శరవేగంగా పెరుగుతున్నాయి. రాబోయే రోజుల్లో ప్రపంచంలోనే భారత్‌ను 'విశ్వగురు' స్థానంలో నిలబెట్టడం ఖాయం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఇదే సమయంలో, దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్న కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ వ్యవహారంపై మీడియా అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ స్పందించారు. ఆ వివాదం పూర్తిగా కేంద్ర ఎన్నికల కమిషన్ (ఈసీఐ) పరిధిలోని అంశమని స్పష్టం చేశారు. ఇందులో రాజకీయ జోక్యం ఏమీ లేదని, చట్టప్రకారం ఈసీనే దానిపై తగిన నిర్ణయం తీసుకుంటుందని ఆయన వ్యాఖ్యానించారు.



## ప్రధానిగా నెహ్రూ రికార్డును బ్రేక్ చేసిన నరేంద్రమోదీ.. తెలంగాణ బీజేపీ చీఫ్ స్పందన

(మొదటి పేజీ తరువాయి)

ఎరిట ఉన్న రికార్డును ఆయన అధిగమించారు. నెహ్రూ 4,398 రోజుల పాటు ఈ పదవిలో ఉండగా, మోదీ 4,399 రోజులు పూర్తి చేసుకుని నూతన చరిత్రను లిఖించారు.ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణకు చెందిన బీజేపీ నాయకులు రామచంద్రరావు ప్రధాని మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. ఇది ఒక చారిత్రక మైలురాయి అని ఆయన 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. 140 కోట్ల భారతీయుల ఆకాంక్షలకు, అచంచలమైన నమ్మకానికి మోదీ నిదర్శనమని, ఆయన పదవీకాలం దేశ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయమని కొనియాడారు.నరేంద్ర మోదీ 2014 మే 26న తొలిసారిగా ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం 2019లో రెండోసారి, 2024 జూన్ 9న సంకీర్ణ ప్రభుత్వ సారథిగా మూడోసారి పగ్గాలు చేపట్టారు. మోదీ నాయకత్వంలో పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత, ఆర్టికల్ 370 రద్దు, నక్సలిజం అణచివేత, సరిహద్దుల బలోపేతం వంటి కీలక రంగాల్లో దేశం గణనీయమైన పురోగతి సాధించిందని రామచంద్రరావు వివరించారు.మరోవైపు, ప్రధాని మోదీ ఘనతను అభినందిస్తూ కేంద్ర కేబినెట్ తీర్మానం చేసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా సహా పలువురు బీజేపీ అగ్రనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## ఫ్యూచర్ సిటీకి తొలి అడుగు.. కార్యాలయాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టు రాష్ట్ర భవిష్యత్తు ముఖచిత్రాన్ని మార్చబోతోందని ధీమా వ్యక్తం చేశారు.కేవలం 150 రోజుల రికార్డు సమయంలో ఫ్యూచర్ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయ భవనాన్ని పూర్తి చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి, వేగానికి నిదర్శనమని ముఖ్యమంత్రి తెలిపారు. రాబోయే ఎనిమిదేళ్లలో ఫ్యూచర్ సిటీని న్యూయార్క్, టోక్యో, సింగపూర్ వంటి అంతర్జాతీయ నగరాలకు దీటుగా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. 2034 నాటికి తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్య సాధనలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీపై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. గతంలో హైటెక్ సిటీ, ఔటర్ రింగ్ రోడ్, జీనోమ్ వ్యాలీ వంటి ప్రాజెక్టులతో హైదరాబాద్ విస్తరించడం వల్లే ప్రపంచ పటంలో నగరానికి ప్రత్యేక స్థానం లభించిందని గుర్తుచేశారు. ప్రస్తుతం ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును అడ్డుకునేందుకు బీఆర్ఎస్ నేతలు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు తిరస్కరించిన ఆ పార్టీ, అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తే రాజకీయంగా మరింత కనుమరుగవుతుందని హెచ్చరించారు.ఇటీవల కురిసిన వర్షాలకు హైదరాబాద్‌లో రహదారులు జలమయం కావడాన్ని ప్రస్తావిస్తూ.. చెరువులు, నీటి వనరులు ఆక్రమణలే ఇందుకు ప్రధాన కారణమని ముఖ్యమంత్రి అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో జరిగిన భూకబ్జాలను తొలగించి, చెరువులను పునరుద్ధరించడం ద్వారా 'లేక్ ఎకానమీ'ని అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించేందుకు ఈ ఏడాది డిసెంబర్‌లో మరో గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.హైదరాబాద్ నగరాన్ని నిరంతరం విస్తరించడం వల్లే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని ఆయన అన్నారు. ప్రస్తుతం రంగారెడ్డి జిల్లాలో భూముల ధరలు బంగారం ధరను మించిపోయాయని పేర్కొన్నారు. ఆనాటి నిజాం రాజులు, కులీకుతుబ్‌షాలు హైదరాబాద్ నగరాన్ని అనేక పర్యాయాలు విస్తరించారని గుర్తుచేశారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి బీఆర్ఎస్ కుట్రలు చేస్తోందని, ఇలాగే వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కదని ముఖ్యమంత్రి విమర్శించారు.

## హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు తీవ్ర అసంతృప్తి.. ఆదేశాల ఉల్లంఘనపై సీరియస్

- కోర్టు ధిక్కరణ కేసులో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తీరుపై హైకోర్టు అసంతృప్తి
- భూ వివాదాల్లో కోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘిస్తున్నారని ఆరోపణలు
- గతంలోనూ కమిషనర్‌కు పలుమార్లు నోటీసులు జారీ చేసిన న్యాయస్థానం
- చట్టానికి ఎవరూ అతీతులు కారని హైకోర్టు స్పష్టీకరణ
- తాజా విచారణలో కమిషనర్ నుంచి పూర్తి వివరణ కోరిన కోర్టు

కోర్టు ధిక్కరణ కేసుకు సంబంధించి 'హైడ్రా' (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) కమిషనర్ ఏవీ రంగనాథ్ తీరుపై తెలంగాణ హైకోర్టు మరోసారి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. భూ వివాదాలకు సంబంధించిన కేసుల్లో న్యాయస్థానం జారీ చేసిన ఆదేశాలను పదేపదే ధిక్కరించడంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది.వివాదాస్పద ఆస్తుల వ్యవహారంలో కోర్టు ఉత్తర్వులను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘిస్తున్నారనే ఆరోపణలపై దాఖలైన పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా వివాదాస్పద స్థలాల్లో సైన్ బోర్డుల తొలగింపు, యథాతథ స్థితి (స్టేటస్ కో) పాటించకపోవడం వంటి అంశాలను కోర్టు ప్రస్తావించింది. కమిషనర్ అనుసరిస్తున్న వైఖరి, ప్రక్రియాపరమైన లోపాలపై న్యాయస్థానం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. వ్యక్తిగతంగా హాజరు కాలేని పక్షంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరణ ఇచ్చే అవకాశాన్ని వినియోగించుకోకపోవడాన్ని తప్పుబట్టింది. విచారణకు గైర్హాజరవుతూ మినహాయింపు కోరుతూ కనీసం అఫిడవిట్ కూడా దాఖలు చేయకపోవడం ఆయన నిర్లక్ష్యానికి నిదర్శనమని ఘాటు వ్యాఖ్యలు చేసింది.హైకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, 20 రోజుల వరకు బోర్డును ఎందుకు తొలగించలేదో, విచారణకు ఎందుకు హాజరు కాలేదో వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ ధర్మాసనం విచారణను మధ్యాహ్నానికి వాయిదా వేసింది. అనంతరం హైడ్రా తరపు న్యాయవాది అఫిడవిట్ సమర్పించడంతో వ్యక్తిగత హాజరు నుంచి కమిషనర్‌కు మినహాయింపునిచ్చింది. అయితే, దాఖలు చేసిన అఫిడవిట్ అసంపూర్తిగా, నిర్లక్ష్యంగా ఉందని అభిప్రాయపడిన కోర్టు.. మరింత సమగ్రమైన నివేదికను సమర్పించాలని స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాలను బేఖాతరు చేయడం రంగనాథ్ వృత్తిపరమైన కెరీర్‌పై ప్రభావం చూపుతుందని, ఈ విషయాన్ని ఆయనకు స్పష్టం చేయాలని న్యాయవాదికి సూచిస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.



# జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించిన గౌరవ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**మన దునియా, జూన్ 10,మంచిర్యాల**

తెలంగాణ యువతకు అంతర్జాతీయ ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా హాజరైన ఐఏఎస్ అధికారులు, సింగరేణి ఉన్నతాధికారులు ప్రముఖులు జర్మన్ 'ఆస్బిల్డుంగ్' ప్రోగ్రామ్‌కు ఎంపికైన అభ్యర్థులకు ఆఫర్ లెటర్ల పంపిణీ తెలంగాణ రాష్ట్ర యువతకు విదేశాలలో విస్తృతమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో 'తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్' (టమాకామ్), ఉపాధి మరియు శిక్షణ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమం" ఈ రోజు మంచిర్యాల జిల్లా మందమర్రిలో ఘనంగా ప్రారంభమైంది.మందమర్రిలోని 'స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్' (ఎస్ డి పి సి) ఎల్లందు క్లబ్ వేదికగా జరిగిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి గౌరవ ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, కార్మిక శాఖ, గనులు భూగర్భ శాస్త్ర మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణా కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి వివేక్ వెంకట స్వామి ప్రారంభోత్సవ ఉపన్యాసం చేశారు. జర్మనీతో పాటు ఇతర యూరోపియన్ దేశాలలో ఉద్యోగ అవకాశాలు సాధించడానికి అవసరమైన జర్మన్ భాషా పరిజ్ఞానాన్ని (ప్రాథమిక మధ్యస్థాయి) అభ్యర్థులు ఈ శిక్షణ ద్వారా పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులు అంతర్జాతీయ ఉద్యోగ మార్కెట్‌కు సంపూర్ణంగా సిద్ధమవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం, జర్మన్ 'ఆస్బిల్డుంగ్ ' (ఆసబిల్డింగ్) ప్రోగ్రామ్‌కు విజయవంతంగా ఎంపికైన అభ్యర్థులకు గౌరవ మంత్రి చేతుల మీదుగా అధికారిక ఆఫర్ లెటర్లను అందజేశారు ఆశావహ అభ్యర్థులతో ముఖాముఖి (ఇంటరక్టివ్ సెషన్) మాట్లాడారు.సింగరేణి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ సేవలు (ఎస్ డి పి సి):ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ మాట్లాడుతూ, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ సి సి ఎల్) పరిధిలోని ఈ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ కేవలం స్థానిక యువతకే కాకుండా, ఈ ప్రాంత నిరుద్యోగులకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను



అందిస్తూ వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. ఇప్పుడు టమాకామ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయి జర్మన్ భాషా శిక్షణకు కూడా ఈ కేంద్రాన్ని వేదికగా మార్చడం అభినందనీయమన్నారు. అధునాతన వసతులు ఉన్న ఈ కేంద్రం ద్వారా యువత అంతర్జాతీయ అవకాశాలను సులువుగా అందుకోగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ప్రారంభోత్సవం లో శ్రీమతి ఎ.కాంతి వెస్లీ,ఐఏఎస్ కమీషనర్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్, పి చంద్రయ్య ఐఏఎస్ అడిషనల్ కలెక్టర్, బి రాములు అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ, రేఖా రాణి, జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్, ఏ రమేష్ బాబు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్, శ్రీమతి నాగభారతి జనరల్ మేనేజర్ (టమాకామ్), ఎన్.రాధాకృష్ణ సింగరేణి జనరల్ మేనేజర్ మందమర్రి ఏరియా, మందమర్రి మున్సిపల్ కమిషనర్ టి రాజలింగు, రాము రీజినల్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వరంగల్, ఏ రవికృష్ణ డిస్టిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ మంచిర్యాల్, పి అనిల్ కుమార్ మేనేజర్ (టమ్ కామ్), సింగరేణి జీఎంవీటీసీ అడిషనల్ మేనేజర్ శ్రీధర్,తో పాటు సంబంధిత శాఖల అధికారులు, శిక్షకులు మరియు పెద్ద సంఖ్యలో భాషా శిక్షణ అభ్యర్థులు పాల్గొన్నారు.విదేశీ ఉపాధిపై ఆసక్తి ఉన్న రాష్ట్ర యువత ఈ శిక్షణా అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని టామ్కామ్ జిల్లా ఉపాధి కార్యాలయం వారు కోరారు.

# బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించండి





**జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయుల అవగాహన**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా,జన్నారం :జూన్;10.**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని ధర్మారం ప్రభుత్వ పాఠశాల ఆధ్వర్యంలో జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయ బృందం ఇప్పలపల్లి గ్రామాన్ని సందర్శించి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాల్సిన అవసరాన్ని వివరించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంబడి సత్యం మాట్లాడుతూ ధర్మారం ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్నామని తెలిపారు. నర్సరీ నుంచి ఉన్నత తరగతుల వరకు విద్య అందుబాటులో ఉందని, విద్యార్థులకు పోటీ పరీక్షలపై అవగాహన కల్పించడంతో పాటు రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులను పాఠశాలలో నమోదు చేశారు.అనంతరం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ధర్మారంలో నిర్వహించిన గ్రామసభకు ఉపాధ్యాయులు హాజరయ్యారు. గ్రామసభలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి పాఠశాలలో నర్సరీ తరగతులు నిర్వహిస్తున్నామని, ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన బోధన, గురుకుల ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ, డిజిటల్ పాఠాలు, ప్రతి వారం అమెరికా నుండి నిపుణులచే ఉచిత ప్రత్యేక తరగతులు అందిస్తున్నామని తెలిపారు.గ్రామ ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు విద్యార్థుల నమోదుకు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల నమోదు పెంపుకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

## "ఖమ్మం జిల్లా కేంద్రంలో ఓ కీచకుడి దుర్మార్గం"

**మన దునియా,ఖమ్మం:జూన్ 10**

ఖమ్మంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మన్‌గా పనిచేసే వ్యక్తి మనుమరాలు (12)పై అదే అపార్ట్‌మెంట్‌లోని ఓ ఫ్లాట్‌లో ఉంటున్న మహ్మద్ గౌస్ (50) కన్నేశాడు.15 రోజుల క్రితం ఆమెతో అసభ్యంగా ప్రవర్తించగా, బాలిక తన తల్లికి చెప్పింది. ఆమె ఈ విషయాన్ని ఓ ఫ్లాట్‌లోని మహిళకు చెప్పగా, బాలికను ఒంటరిగా బయటకు పంపొద్దని సూచించింది.ఈ నెల 6న గౌస్ భార్య ఇంట్లో లేని సమయంలో, తన ఫ్లాట్ ఉన్న అంతస్తులోకి బాలిక రావడాన్ని గమనించిన గౌస్.. ఆమెను బలవంతంగా ఇంట్లోకి లాక్కెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు.అనంతరం బాధితురాలు ఈ విషయాన్ని బయటపెడుతుందనే ఉద్దేశంతో ఆమెను హతమార్చేందుకు ఐదో అంతస్తు నుంచి కిందకు తోసేశాడు. తర్వాత ఏమీ తెలియనట్టుగా కిందకు వచ్చి, బాలిక కళ్లు తిరిగి పడిపోయి ఉంటుందని అందరినీ నమ్మించే ప్రయత్నం చేశాడు.అయితే సోమవారం సాయంత్రానికి కాస్త కోలుకున్న బాలిక.. అత్యాచారం, హత్యాయత్నం గురించి తన మేనమామకు చెప్పగా, ఆయన ఇతర కుటుంబ సభ్యులతో కలిసి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో గౌస్‌పై ఫిర్యాదు చేశారు.అనంతరం బాధితురాలి నుంచి న్యాయమూర్తి వాంగ్మూలం సేకరించారు. ఈ మేరకు గౌస్‌పై పోక్సో కేసుతో పాటు హత్యాయత్నం కేసు కూడా నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.!!



# కరెంట్ కోతలు నిలిపివేయాలి

**తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు వాసాల సంపత్**



**మన దునియా, జూన్ 10,మంచిర్యాల**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో నాణ్యమైన 24 గంటల కరెంటు అందిస్తామని చెప్పి ప్రతి రోజు గంట నుండి రెండు గంటలు కరెంటు కోతలు కోస్తున్నారు. ఈ ప్రభుత్వాన్ని అధికారులను తెలుగుదేశం పార్టీ మందమర్రి పట్టణ అధ్యక్షులు వాసాల సంపత్ మాటాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలు రోజంతా కష్టపడి ఇంటికి వచ్చి భార్య పిల్లలతో సరదాగా గడిపి. నిద్ర పోయే సమయంలో అకారణంగా కరెంటు తీస్తున్నారని రాత్రి 10 నుండి 12 సమయంలో కరెంటు తీస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు రాబోయేది వర్షకాలం మరి ఇలా కరెంట్ తీసివేస్తే. పాముల విషపూరితమైన.జీవులతో ప్రమాదం పొంచి ఉంది కావున ఇప్పటికైనా నాణ్యమైన కరెంటు 24 గంటలు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు జూపాక సంధ్య, మున్సిపల్ ఇంచార్జి కోడి వారి కవిత, రమా, రాజేశ్వరి, శైలజ, రాయ మల్లు, నారాయణ, వాణి,ఈశ్వర్ లక్ష్మి, భారతి, లావణ్య, రామ హర్షిత, సునీత,వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరిలో కాల్పుల కలకలం.. భార్యను తుపాకీతో కాల్చి చంపిన భర్త అరుణ్

**మన దునియా,హైదరాబాద్:జూన్ 10**




హైదరాబాద్ నగరంలోని మల్కాజ్‌గిరి ప్రాంతంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. భార్యాభర్తల మధ్య నెలకొన్న కుటుంబ వివాదం చివరికి హత్యకు దారి తీసింది. భార్య ఉషారాణిని ఆమె భర్త అరుణ్ తుపాకీతో కాల్చి హతమార్చిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.పోలీసుల సమాచారం ప్రకారం, అరుణ్ మరియు ఉషారాణి మధ్య గత కొంతకాలంగా వివాదాలు కొనసాగుతున్నాయి. పలుమార్లు ఘర్షణలు జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఈ క్రమంలో తెల్లవారుజామున "మాట్లాడుకుందాం" అంటూ ఉషారాణిని పిలిపించిన అరుణ్, ముందస్తు ప్రణాళికతో మరో వ్యక్తి సహాయంతో ఆమెపై కాల్పులు జరిపినట్లు ఆరోపణలు ఉన్నాయి.కాల్పుల ఘటనలో ఉషారాణి అక్కడికక్కడే మృతి చెందగా, నిందితుడు అరుణ్ పరారయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ప్రాథమిక విచారణలో అరుణ్ గతంలో కూడా తుపాకీతో బెదిరింపులకు పాల్పడినట్లు తెలుస్తోంది. మూడు నెలల క్రితం అంబర్‌పేట్ ప్రాంతంలో తుపాకీతో హల్‌చల్ చేసిన కేసులో కూడా అతడి పేరు ఉన్నట్లు సమాచారం. అలాగే పాతబస్తీకి చెందిన కొందరి ద్వారా అక్రమంగా తుపాకీ సంపాదించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.పోలీసులు నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

# మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్యంపై దాడి

**మహంతి అర్జున్ కుమార్**

**మన దునియా, జూన్ 10, మంచిర్యాల**



మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కురాలు మీనాక్షి నటరాజన్ నా మినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్యంపై జరిగిన ప్రత్యక్ష దాడి అని యువజన కాంగ్రెస్ నాయకుడు మహంతి అర్జున్ కుమార్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ, దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నాయకత్వంలో ప్రతిపక్షాల గొంతు నొక్కే చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. గతంలో ఓటర్ల జాబితాల్లో అక్రమ మార్పులు, ప్రతిపక్ష ఓట్ల తొలగింపులు వంటి చర్యలకు పాల్పడిన బీజేపీ ప్రభుత్వం, ఇప్పుడు ప్రతిపక్ష అభ్యర్థులను ఎన్నికల బరిలోనే నిలవనీయకుండా చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతం కలిగించే చర్య అని అన్నారు.మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ కేవలం ఒక వ్యక్తికి జరిగిన అన్యాయం మాత్రమే కాదని, దేశ రాజ్యాంగ స్ఫూర్తిని, ప్రజాస్వామ్య విలువలను అవమానపరిచే చర్యగా అభివర్ణించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచే ఇటువంటి నియంతృత్వ ధోరణులను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో చెన్నూరు ఎమ్మెల్యే, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి నాయకత్వంలో మందమర్రి అంబేద్కర్ చౌక్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని వెల్లడించారు.ప్రజల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు చివరి వరకు పోరాడతామని యువజన కాంగ్రెస్ నాయకుడు మహంతి అర్జున్ కుమార్ స్పష్టం చేశారు.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## రోడ్డు భద్రతపై మహబూబాబాద్ జిల్లాలో కీలక నిర్ణయం

**ఒక్కరోజే 119 గ్రామపంచాయతీలు, 09 వార్డుల్లో "నో హెల్మెట్ -- నో ఎంట్రీ" తీర్మానాలు**




**మన దునియా,మహబూబాబాద్,జూన్ 10**

మహబూబాబాద్ జిల్లాలో రోడ్డు భద్రతా నియమాల అమలుపై కీలక చర్యలు ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా ఒక్కరోజే 119 గ్రామపంచాయతీలు,09 వార్డుల్లో "నో హెల్మెట్ -- నో ఎంట్రీ" తీర్మానాలు ఆమోదించడం విశేషం. "సురక్షిత -- గంజాయి రహిత ఆదర్శ గ్రామం" లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా ఎస్పీ డా. శబరీష్. పి, ఐపీఎస్ పిలుపునిచ్చారు.మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన గ్రామసభలో "అరైవ్ అలైవ్ కార్యక్రమం మరియు రహదారి భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డా. శబరీష్ పి, ఐపీఎస్ గ్రామస్తులకు రహదారి భద్రత, గంజాయి నిర్మూలనపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందికి హెల్మెట్లను పంపిణీ చేసిన ఎస్పీ, హెల్మెట్ ధరించకపోవడం వల్లే అధిక శాతం రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టం సంభవిస్తోందని తెలిపారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.గ్రామపంచాయతీలు అమలు చేస్తున్న "నో హెల్మెట్ -- నో ఎంట్రీ" నిర్ణయం అభినందనీయమని పేర్కొంటూ, ఈ నిర్ణయం తీసుకున్న గ్రామాల సర్పంచులను ప్రత్యేకంగా అభినందించారు. "మన ఊరు -- మన బాధ్యత" కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.ఈ రోజు నిర్వహించిన గ్రామసభల్లో 119 గ్రామపంచాయతీలు, 09 వార్డుల్లో సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, పాలకవర్గ సభ్యులు మరియు గ్రామస్తులు కలిసి ప్రత్యేక తీర్మానాలు ఆమోదించడం జరిగిందని ఎస్పీ వెల్లడించారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతను పెంపొందించుకోవడం, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం, గంజాయి అనే మహమ్మారిని గ్రామాల్లోకి రానివ్వకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు ఏకగ్రీవంగా నిర్ణయించడం హర్షణీయమని తెలిపారు.గంజాయి నిర్మూలన కోసం జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని పేర్కొన్న ఎస్పీ, గంజాయి విక్రయాలు లేదా సరఫరాపై 8712656999 నంబర్‌కు పక్కా సమాచారం అందించిన వారికి రూ.5,000 నగదు బహుమతి అందజేస్తామని ప్రకటించారు.అదేవిధంగా మైనర్లు వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, సీట్ బెల్ట్ ధరించకుండా ప్రయాణించడం, వాహన నంబర్ ప్లేట్లలో మార్పులు చేయడం వంటి నిబంధనల ఉల్లంఘనలను ఉపేక్షించబోమని హెచ్చరించారు. ట్రాక్టర్ల వెనుక భాగంలో ఎరుపు రంగు రిఫ్లెక్టర్ స్టిక్కర్లు ఏర్పాటు చేసుకోవాలని, వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను సక్రమంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి శంకర్ నాయక్, గూడూరు సీఐ విజయ్, ఎస్ఐ గిరిధర్, ఎంఆర్ఓ నాగభవాని, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్ సునీత, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధరలు తగ్గిస్తారా.. గద్దె దిగుతారా?

**మన దునియా,హనుమకొండ జిల్లా:జూన్ 10**



ప్రజలకు భారంగా పరిణమించిన అధిక ధరలను తగ్గిస్తారా..లేక గద్దె దిగుతారా.. అని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు కేంద్రంలోని మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సిపిఐ రాష్ట్ర వ్యాప్తం పిలుపులో భాగంగా ఆధిక ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం హనుమకొండ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. సిపిఐ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్య క్రమంలో తొలుత ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియం నుండి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటికే పెట్రోల్ డీజిల్ ధరలను భారీగా పెంచిన ప్రభుత్వం తాజాగా వంట గ్యాస్ ధరలను పెంచి పేదలపైభారం మోపిందని అన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలకు తోడు నిత్యావసర వస్తువుల ధరలు నింగినంటుతున్నా కేంద్రం నియంత్రించడంలో విఫలం అయిందని అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఇలాగే కొనసాగితే పేదలు, సామాన్య, మధ్య తరగతి ప్రజలు జీవించలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.జాతీయస్థాయిలో యుద్ధ వాతావరణం వల్ల ముడి చమురు రేట్లు పెరిగాయని సాకు చూపిస్తూ నిత్యావసర వస్తువుల ధరలు పెంచితే పేదవాని జీవనం ఎలా కొనసాగాలని ప్రశ్నించారు. వంట గ్యాస్ తో పాటు కమర్షియల్ పెరిగిన ధరలపై సిపిఐ హనుమకొండ కలెక్టరేట్ ముట్టడి గ్యాస్ ధరలు పెంచడం వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన చిన్న చిన్న వ్యాపారస్తులు ఉపాధి కోల్పోయి రోడ్డుమీద పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసర సరుకుల ధరలు ఇలాగే కొనసాగితే సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, జిల్లా నాయకులు కర్రె లక్ష్మణ్, ఉట్కూరి రాములు, మునిగాల బిక్షపతి, ఏదునూరి వెంకట్రాజం, సంతోష్, రవి, జక్కు రాజు గౌడ్, వేల్పుల సారంగపాణి, నేదునూరి రాజమౌళి, బత్తిని సదానందం, మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, రాసమల్ల దీనా, రామ రాజేష్ ఖన్నా, శనిగరపు రాజ్ కుమార్, శంకర్ నాయక్, గుంటి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు...

# వెదురు ఆధారిత జీవనోపాధులపై గ్రామస్థులకు అవగాహన





**ఖానాపూర్ ఆర్సి మన దునియా :జూన్ 10.**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ఇందన్‌పల్లి గ్రామంలోని బాంబూ వర్క్‌షాప్‌ను నేడు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ , మంచిర్యాల డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ (డీఎఫ్ఓ) మరియు జన్నారం ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ (ఎఫ్‌డీఓ) సందర్శించారు.ఈ సందర్భంగా నాయకపుగూడ గ్రామస్థులకు వెదురు ఆధారిత జీవనోపాధులు, విలువ ఆధారిత వెదురు ఉత్పత్తుల తయారీ, వాటి మార్కెటింగ్ అవకాశాలు మరియు స్థిరమైన ఆదాయ వనరుల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులతో ప్రత్యక్షంగా మాట్లాడిన ప్రజాప్రతినిధులు, అటవీ శాఖ అధికారులు వెదురు ఆధారిత ఉపాధి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని సూచించారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పన మరియు పర్యావరణ పరిరక్షణలో వెదురు ఆధారిత కార్యకలాపాల ప్రాధాన్యతను వివరించారు.అనంతరం ఇందన్‌పల్లి రేంజ్ కార్యాలయ ఆవరణలో మామిడి మొక్కలను నాటి హరిత కార్యక్రమాన్ని చేపట్టారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇందన్‌పల్లి సర్పంచ్ శంకర్, జన్నారం మండల ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# లంబాడీ అధికారులను టార్గెట్ చేయడం ఆందోళనకరం: లంబాడీ హక్కుల పోరాట సమితి

**ఖానాపూర్ ఆర్సి మన దునియా, జన్నారం; జూన్ 10.**





తెలంగాణ రాష్ట్రంలో లంబాడీ సమాజానికి చెందిన అధికారులపై జరుగుతున్న ఏసీబీ దాడులు, విచారణల నేపథ్యంలో గిరిజన సమాజంలో అనేక అనుమానాలు, ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని లంబాడీ హక్కుల పోరాట సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ బాధావత్ పేర్కొన్నారు.తాజాగా ఆర్‌డబీ ఈఎన్‌సీ మోహన్ నాయక్‌పై జరిగిన ఏసీబీ చర్యల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అవినీతి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదని, అయితే చట్టం అందరికీ సమానంగా అమలవుతుందా లేదా అనే సందేహాలు సమాజంలో వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు.లంబాడీ సమాజానికి చెందిన అధికారుల పేర్లు తరచూ వార్తల్లోకి రావడం వల్ల ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకున్నారనే భావన ప్రజల్లో ఏర్పడుతోందని అన్నారు. ఈ పరిస్థితిపై ప్రభుత్వం స్పందించి ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో, ఉద్యమంలో, రాజకీయంగా లంబాడీ సమాజం కీలక పాత్ర పోషించిందని గుర్తు చేస్తూ, ఆ సమాజానికి తగిన రాజకీయ ప్రాధాన్యం, అధికార వ్యవస్థలో సముచిత గుర్తింపు, నిర్ణయాత్మక పదవుల్లో భాగస్వామ్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ప్రభుత్వంలో ఉన్న గిరిజన ప్రజాప్రతినిధులు, లంబాడీ నాయకులు కూడా ఈ అంశంపై తమ వైఖరిని స్పష్టంగా వెల్లడించాలని కోరారు. లంబాడీ సమాజం ఆత్మగౌరవానికి భంగం కలిగించే పరిస్థితులు ఏర్పడితే మౌనం పాటించడం సరికాదన్నారు.అవినీతి నిరోధక చర్యలు నిష్పాక్షికంగా, పారదర్శకంగా జరగాలని, ఏ ఒక్క వర్గంపై వివక్ష చూపుతున్నారనే భావన కలగకుండా ప్రభుత్వం వ్యవహరించాలని డిమాండ్ చేశారు. గిరిజన ఉద్యోగులపై కక్షపూరిత ధోరణి కొనసాగుతోందనే ఆరోపణలపై ప్రభుత్వం స్పందించాలని కోరారు.లంబాడీ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, రాజకీయ ప్రాతినిధ్యాన్ని పరిరక్షించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాలను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ అంశంపై లంబాడీ సంఘాలు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగ సంఘాలు, విద్యార్థి మరియు యువజన నాయకులతో విస్తృత స్థాయి చర్చలు నిర్వహించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించాలని రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందన్నారు.

# గుండ్ల చెరువు మత్తడి తగ్గించాలి

**కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**మన దునియా హుజూరాబాద్, నియోజకవర్గం,**

హుజూరాబాద్ పట్టణంలోని గుండ్ల చెరువు మత్తడి ఎత్తుగా ఉండటంతో ప్రతి వర్షాకాలంలో బ్యాక్‌వాటర్ ప్రభావం వల్ల పలు కాలనీలు జలమయం అవుతున్నాయని, రైతుల వ్యవసాయ భూములు కూడా నష్టపోతున్నాయని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ బాధిత రైతులు, స్థానిక ప్రజలు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గుండ్ల చెరువు మత్తడి ఎత్తుగా ఉండటంతో పోచమ్మవాడతో పాటు పలు



PADI KAUSHIK REDDY,
Member of Legislative Assembly,
31- Huzurabad Constituency.

H.No. 14-174,
Municipal Office Road,
Huzurabad - 505 468,
Dist. Karimnagar (T.S).
Mobile: 99492 19999
Email: padikaushikreddy@gmail.com

Lr.No.107/MLA/HZB/PKR/2026

Dated: 10.06.2026.

To
The District Collector & Magistrate,
Karimnagar District.

Dear Collector Garu,

Subject: Request for Reduction of Gundla Cheruvu Weir Height to Prevent Flooding and Protect Farmers and Residents in Huzurabad Town – Reg.

*********

I would like to bring to your kind notice a serious public issue concerning Gundla Cheruvu located in Huzurabad Town. The residents of Pochammawada and several other colonies, along with farmers residing in the surrounding areas, have represented to me that the existing height of the surplus weir of Gundla Cheruvu is causing severe backwater effects during every monsoon season. As a result, residential colonies are frequently inundated, causing immense hardship to the people and damage to their properties.

Further, nearly 100 farmers cultivating agricultural lands on the upstream side of the tank are suffering heavy crop losses every year due to waterlogging and submergence of their fields caused by the elevated surplus weir level. This recurring problem is adversely affecting the livelihoods of farming families and creating significant inconvenience to the local population.

In response to the representations received, I personally inspected the site along with the Executive Engineer (EE) and Deputy Executive Engineer (DE) of the Irrigation Department. During the inspection, the affected farmers and local residents explained the gravity of the issue and submitted their grievances seeking a permanent solution.

In view of the above, I earnestly request you to direct the concerned Irrigation Department officials to conduct a detailed technical assessment and take necessary measures for reducing the height of the Gundla Cheruvu weir (Mattadi) so as to prevent backwater flooding, safeguard residential colonies, and protect agricultural lands from recurring inundation.

I further request that the matter be treated as urgent and appropriate action be initiated at the earliest in the larger public interest.

With regards.

Yours Sincerely
(PADI KAUSHIK REDDY)



కాలనీలు, వందల ఎకరాల పంట భూములు ప్రతి ఏడాది నీట మునిగి నష్టపోతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు, రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి చెరువు మత్తడిని తగ్గించి శాశ్వత పరిష్కారం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం తన పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

# లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పూర్తి గడువు ప్రకటించాలి





**బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ**

**తెలంగాణకు కేంద్రం నిధులు ఇస్తున్నా రాష్ట్రం వినియోగించుకోవడం లేదన్న డీకే అరుణ**

**ఎన్నికల హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపణ**

**సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలని సూచన**

**కొందుర్గ్ పీహెచ్‌సీలో వైద్యుల కొరతపై ఆందోళన**

**హామీలు అమలు చేసే వరకు బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని డీకే అరుణ హెచ్చరిక**

**షాద్ నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల ప్రారంభం**

**లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పరిశీలన చేసిన ఎంపీ డీకే అరుణ**

**మన దునియా,షాద్‌నగర్:జూన్ 10**

షాద్‌నగర్ నియోజకవర్గంలో ఎంపీ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ప్రారంభించారు. అనంతరం లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను పరిశీలించి మీడియాతో మాట్లాడారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని, 4,399 రోజుల పాటు ప్రధానిగా సేవలందించి రికార్డు సృష్టించారని పేర్కొన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంతో దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని, భారత ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో నాల్గవ స్థానానికి తీసుకువచ్చారని అన్నారు.మోదీ పాలనకు 12 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని జానంపేట శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. జనధన్ ఖాతాలు, మహిళా సాధికారత, స్వయం సహాయక సంఘాలకు రుణాలు, రైతులకు పీఎం కిసాన్, కోవిడ్ సమయంలో ఉచిత వ్యాక్సినేషన్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేసిందన్నారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పాలమూరు --రంగారెడ్డి ప్రాజెక్టులో కీలక భాగమని పేర్కొన్న డీకే అరుణ, 2013లో తాను మంత్రిగా ఉన్న సమయంలో ప్రాజెక్టుకు అవసరమైన జీవోలను జారీ చేయించినట్లు గుర్తు చేశారు. పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రాజెక్టు రూపకల్పన జరిగిందని, అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం అసలు రూపురేఖలను మార్చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా పెండింగ్ ప్రాజెక్టులకు తగిన నిధులు కేటాయించలేదని విమర్శించారు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా అంశాన్ని కాంగ్రెస్ రాజకీయ నినాదంగా మార్చిందని, రాష్ట్ర విభజన సమయంలోనే జాతీయ హోదా ఎందుకు సాధించలేకపోయిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీల అమలులో విఫలమయ్యారని ఆరోపించిన ఆమె, మహిళలు, రైతులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఇంకా నెరవేరలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు రావలసిన నిధులను నిష్పక్షపాతంగా విడుదల చేస్తోందని, వాటిని సమర్థంగా వినియోగించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతోందని వ్యాఖ్యానించారు.హైదరాబాద్‌లో స్వల్ప వర్షానికే రహదారులు జలమయం అవుతున్నాయని, ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా మారాయని పేర్కొన్నారు. కేంద్ర నిధులతోనే రాష్ట్రంలో రహదారులు, రైల్వే స్టేషన్లు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మహిళా సంఘాల భవనాలు వంటి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు.లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్, గట్టు లిఫ్ట్ తదితర పెండింగ్ ప్రాజెక్టులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన గడువు ప్రకటించాలని డిమాండ్ చేశారు. కొందుర్గ్ మండలంలోని సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ ప్రతిపాదనపై ప్రజల్లో ఆందోళన ఉందని, ప్రభుత్వం ఆ ఆలోచనను విరమించుకోవాలని సూచించారు.అలాగే కొందుర్గ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల కొరత ఉందని తన దృష్టికి వచ్చిందని, జిల్లా వైద్యాధికారులు వెంటనే అవసరమైన వైద్యులను నియమించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డీకే అరుణ కోరారు..

# సీక్రెట్ డేటింగ్ యాప్స్ ముప్పు..

**కుటుంబ బంధాలను కుదేలు చేస్తున్న 'రహస్య సంబంధాల' ట్రెండ్!**

**మన దునియా,హైదరాబాద్:జూన్ 10**




దేశంలో సీక్రెట్ డేటింగ్ యాప్స్ పేరిట శృంగార వేట ఆందోళనకర స్థాయిలో పెరుగుతోందన్న నివేదికలు సామాజిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. డిజిటల్ యుగంలో గోప్య సంబంధాల కోసం రూపొందిన కొన్ని యాప్స్ వినియోగం భారీగా పెరుగుతుండటం కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా వివాహితులను లక్ష్యంగా చేసుకుని పనిచేస్తున్న ప్రైవేట్ డేటింగ్ ప్లాట్‌ఫార్మ్‌లు, గోప్య పరిచయ యాప్స్ కారణంగా వివాహేతర సంబంధాలు, కుటుంబ విభేదాలు పెరుగుతున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.పలు మార్కెట్ అంచనాలు, డిజిటల్ ట్రెండ్ నివేదికల ప్రకారం గత ఐదేళ్లలో దేశవ్యాప్తంగా సుమారు 4.5 కోట్ల మంది గోప్య పరిచయాలు, వ్యక్తిగత సంబంధాల కోసం ఈ తరహా యాప్స్‌లో చేరినట్లు సమాచారం. అందులోనూ ఒక్క గత ఏడాదిలోనే సుమారు 1.6 కోట్ల మంది కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం కలకలం రేపుతోంది. ఈ సంఖ్యలు యువతతో పాటు వివాహితుల్లో కూడా ఈ యాప్స్ వినియోగం వేగంగా పెరుగుతోందని సూచిస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ముఖ్యంగా పెళ్లైన వారే ఎక్కువగా ఈ యాప్స్‌కు బానిసలవుతూ వివాహేతర సంబంధాల వైపు మళ్లుతున్నారని పలు నివేదికలు పేర్కొంటున్నాయి. ప్రారంభంలో సాధారణ చాటింగ్, స్నేహం పేరిట మొదలయ్యే పరిచయాలు క్రమంగా భావోద్వేగ, ఆర్థిక, శారీరక సంబంధాలుగా మారి కుటుంబ బంధాల్లో చీలికలకు దారి తీస్తున్నాయని సామాజిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. దాంపత్య జీవితంలో కమ్యూనికేషన్ లోపం, భావోద్వేగ దూరం, ఒంటరితనం, సోషల్ మీడియా ప్రభావం కూడా ఈ ధోరణి పెరగడానికి కారణాలుగా గుర్తిస్తున్నారు.ఇటీవలి కాలంలో వివాహేతర సంబంధాల నేపథ్యంలో హత్యలు, ఆత్మహత్యలు, గృహహింస, బ్లాక్‌మెయిల్, ఆన్‌లైన్ మోసాలు వంటి ఘటనలు దేశవ్యాప్తంగా వెలుగులోకి వస్తున్నాయి. గోప్య పరిచయాల పేరిట వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు సేకరించి డబ్బులు డిమాండ్ చేయడం, బెదిరింపులకు పాల్పడటం వంటి సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నట్లు సైబర్ నిపుణులు పేర్కొంటున్నారు.అయితే ప్రతి డేటింగ్ యాప్ లేదా ఆన్‌లైన్ పరిచయం తప్పనిసరిగా ప్రమాదకరమేనని భావించడం సరైంది కాదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. కానీ ఈ భయంకరమైన ట్రెండ్ ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో కుటుంబ బంధాలను నట్టేట ముంచే పరిస్థితులు తలెత్తే ప్రమాదం ఉందని పలు సామాజిక నివేదికలు హెచ్చరిస్తున్నాయి. కుటుంబాల్లో పరస్పర నమ్మకం, స్పష్టమైన సంభాషణ, భావోద్వేగ అనుబంధం బలంగా ఉంటే ఇలాంటి ప్రభావాలను తగ్గించే అవకాశం ఉందని విశ్లేషకులు సూచిస్తున్నారు.డిజిటల్ ప్రపంచంలో సంబంధాల స్వరూపం మారుతున్న తరుణంలో సాంకేతికత వినియోగంలో బాధ్యత, వ్యక్తిగత భద్రత, కుటుంబ విలువలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం మరింత పెరిగిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో ఒంటరి మహిళల సంఖ్య భారీగా పెరుగుదల.. ఎస్ఆర్ఎస్ నివేదికలో కీలక విషయాలు

**మన దునియా,హైదరాబాద్:జూన్ 10**




తెలుగు రాష్ట్రాల్లో ఒంటరిగా జీవిస్తున్న మహిళల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన 'శాంపిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (ఎస్ఆర్ఎస్) స్టాటిస్టికల్ రిపోర్ట్–2024' స్పష్టం చేసింది. విడాకులు, భాగస్వామిని కోల్పోవడం, వివాహం కాకుండా ఒంటరిగా జీవించడం వంటి కారణాలతో పురుషులతో పోలిస్తే మహిళలే అధిక సంఖ్యలో ఒంటరి జీవితాన్ని గడుపుతున్నట్లు నివేదిక వెల్లడించింది.దేశవ్యాప్తంగా ఒంటరిగా జీవిస్తున్న మహిళలు పురుషుల కంటే దాదాపు రెండున్నర రెట్లు ఎక్కువగా ఉండగా, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉండటం గమనార్హం. ఈ రెండు రాష్ట్రాల్లో ఒంటరి మహిళల సంఖ్య పురుషులతో పోలిస్తే దాదాపు నాలుగు నుంచి ఐదు రెట్లు ఎక్కువగా ఉన్నట్లు నివేదికలో ప్రస్తావించారు.సామాజిక నిపుణుల అభిప్రాయం ప్రకారం, కుటుంబ విభేదాలు, విడాకుల పెరుగుదల, భర్తల మరణాలు, ఉపాధి కోసం వలసలు, ఆర్థిక పరిస్థితులు, మహిళల్లో స్వయం ఆధారిత జీవనశైలి పెరగడం వంటి అంశాలు ఈ మార్పులకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో భాగస్వామిని కోల్పోయిన మహిళలు అధికంగా ఒంటరి జీవితాన్ని గడుపుతుండగా, పట్టణ ప్రాంతాల్లో విడాకుల కేసుల పెరుగుదల ప్రభావం కూడా కనిపిస్తున్నదని విశ్లేషకులు చెబుతున్నారు.ఇదిలా ఉండగా, యువశక్తి అధికంగా ఉన్న దేశంగా పేరున్న భారత్ నెమ్మదిగా వృద్ధాప్య సమాజం వైపు అడుగులు వేస్తోందని ఈ నివేదిక సంకేతాలు ఇస్తోంది. జననాల రేటు క్రమంగా తగ్గడం, వృద్ధాప్య మరణాల పెరుగుదల, జీవితకాలం పెరగడం వంటి అంశాలు దేశ జనాభా నిర్మాణంలో కీలక మార్పులకు దారితీస్తున్నాయని నివేదిక పేర్కొంది.ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలు 70 శాతానికి పైగా శ్రామిక జనాభాతో ముందంజలో ఉన్నప్పటికీ, రానున్న కాలంలో వృద్ధుల సంఖ్య పెరగడం, కుటుంబ వ్యవస్థల్లో మార్పులు చోటుచేసుకోవడం, ఒంటరి మహిళల భద్రత మరియు ఆర్థిక స్వావలంబన వంటి అంశాలు ప్రభుత్వాలకు సవాల్‌గా మారే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.మహిళల సామాజిక భద్రత, మానసిక ఆరోగ్యం, ఆర్థిక పరమైన రక్షణ, వృద్ధాప్య సంరక్షణపై ప్రత్యేక విధానాలు అవసరమని సామాజిక వేత్తలు సూచిస్తున్నారు.

## చంద్రుపట్లలో పిల్లరు దశలో ఆగిపోయిన కొత్తగ్రామపంచాయతీ భవనాన్ని పునరుద్ధరించాలి

**స్పెషల్ ఆఫీసర్ ఎంఈఓ వెంకటేశ్వర్లకు సెక్రెటరీ శృతి గారికి దరఖాస్తు ఇస్తున్న వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు**

**మన దునియా ,వాజేడు, జూన్ 10**



ములుగు జిల్లా వాజేడు మండలం 10/ 6 /2026 నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంగా ఈ రోజు చంద్రు పట్ల గ్రామపంచాయతీ లో ప్రత్యేక గ్రామసభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా గ్రామసభ ఎజెండా అంశాలపై చర్చించడం జరిగింది. దీన్ని లో భాగంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో నిర్మాణం చేపట్టిన చంద్రుపట్ల గ్రామపంచాయతీ భవనా న్ని మధ్యలోనే ఆపివేయడం జరిగింది కాంట్రాక్టర్ సబ్ కాంట్రాక్టర్ ఫైనాన్షియల్ గొడవల కారణంగా ఈ పంచాయతీ భవనంతో పాటు మరో మూడు గ్రామపంచాయతీ భవనాలను కూడా అదే కాంట్రాక్టర్ నిర్మాణం చేపట్టగా అవి కూడా నిర్మాణ దశలోనే ఆగిపోయిన వి ఇట్టి విషయాన్ని 99 రోజుల ప్రగతి ప్రణాళికలో ఈరోజు స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్ కు వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు నిర్మాణంలో ఉన్న భవనాన్ని పునరుద్ధరించాలని దరఖాస్తు ఇవ్వడం జరిగింది వారు దీనిపై స్పందించి అతి తొందరగా నిర్మాణంలో ఉన్న భవనాన్ని పై అధికారులకు విన్నవించి దేనిపై భవన్ నిర్మాణం పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినారు దీనిలో భాగంగా మాజీ ఉపసర్పంచ్ నరెడ్ల రమేష్ , దాసరి మురారి , భగత్ నరేంద్ర ,చిడుముల వెంకటి, గోగు నరసింహారావు ,భగత్ సమ్మయ్య , జనగం గంగరాజు ,వార్డు సభ్యులు భగత్ ప్రభాకర్ ఇండ్ల సమ్మయ్య ,దాసరి నరేష్ ,గోగు తిరుపతిరావు ,జిమడ ప్రశాంత్ ,ఇర్ప సత్యనారాయణ గజ్జల సుధాకర్ చెన్నూరి భూషణం ,స్పెషల్ ఆఫీసర్ వచ్చిన, ఎంఈఓ ,మరియు ,గ్రామ పంచాయతీ సెక్రెటరీ, శృతి ,వీరందరూ నిర్మాణంలో ఉన్న కొత్త గ్రామపంచాయతీ భవనం దగ్గరకు వెళ్లి అక్కడ ఉన్న పరిస్థితులు పరిశీలించి విచారించి దీనిపై పై అధికారులకు నివేదిక పంపించి తొందరగా నిర్మాణాన్ని ప్రారంభించే విధంగా చేయిస్తానని వారి అందరి ముందు హామీ ఇచ్చినారు



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## చీజ్ ఆరోగ్యానికి ఎంత మంచిదంటే..?



చీజ్ తో తయారు చేసే ఆహార పదార్థాలు ఎంతో రుచిగా ఉంటాయి. ఇంకా అలాగే చీజ్ కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. చీజ్ ను తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఈ చీజ్ ను మితంగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. చీజ్ లో క్యాల్షియం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకలను ధృడంగా ఇంకా ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. చీజ్ ను తీసుకోవడం వల్ల ఎముకలు గుల్లబారడం ఇంకా ఎముకల పగుళ్లు వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. చీజ్ లో ప్రోటీన్ అనేది ఎక్కువగా ఉంటుంది. కండరాలను ఆరోగ్యంగా ఉంచడంలో, దేహ పుష్టికి ప్రోటీన్ అనేది ఎంతో సహాయపడుతుంది. అంతేకాకుండా చీజ్ లో విటమిన్ బి12, విటమిన్ ఎ, ఫాస్పరస్ ఇంకా జింక్ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడంలో, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఇలా చాలా రకాలుగా సహాయపడతాయి. అలాగే బరువు తగ్గడంలో కూడా చీజ్ మనకు సహాయపడుతుంది. ఈ చీజ్ లో క్యాలరీలు, ప్రోటీన్, కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉన్నప్పటికి దీనిని కొద్ది మోతాదులో తీసుకోగానే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఇంకా చీజ్ ను తీసుకోవడం వల్ల త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది. అందువల్ల మనం ఇతర ఆహారాలను తక్కువగా తీసుకుంటాము. ఇంకా అలాగే కొన్ని రకాల చీజ్ లు ప్రోబయాటిక్స్ ను ఎక్కువగా కలిగి ఉంటాయి. ఇవి పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇంకా జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేయడంలో దోహదపడతాయి. ఈ విధంగా చీజ్ మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని దీనిని తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కాబట్టి ఖచ్చితంగా చీజ్ ని తినండి. అనేక ఆరోగ్య ప్రయోజనాలని పొందండి.

## బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్లు తొలగిపోతాయా?

కిడ్నీలో రాళ్లుంటే బీరు తాగితే కరిగిపోతాయని కొన్ని సార్లు వింటుంటాం. ఇది ఎంత వరకు నిజం. బీర్ రాళ్లను కరిగిస్తుందా, రాళ్ళను పగొలగొట్టి వాటిని బయటకు పంపుతుందా? కానీ ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇది అతిపెద్ద అపోహ. కిడ్నీ మన శరీరంలో చాలా ముఖ్యమైన భాగం. ఇది మన శరీరంలోని టాక్సిన్స్‌ని తొలగించడానికి పని చేస్తుంది. కిడ్నీలో రాళ్ల వల్ల నొప్పి వస్తోందని, చాలా మంది ఆ రాళ్లను తొలగించుకోవడానికి బీరు తాగడం ప్రారంభిస్తారు. ఇప్పుడు బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్ల సమస్య తీరుతుందా అనే ప్రశ్న తలెత్తుతోంది. మరి ఈ విషయంలో అసలు నిజం ఏంటో ఇక్కడ తెలుసుకుందాం. ఇది కేవలం అపోహ మాత్రమేనని నిపుణులు చెబుతున్నారు. దీనికి సంబంధించి శాస్త్రీయ ఆధారం లేదు. అధ్యయనం ప్రకారం, బీర్ ఒక ఆల్కహాలిక్ డ్రింక్. ఇది ఒక మూత్రవిసర్జన, దీనిని తాగినప్పుడు సాధారణం కంటే ఎక్కువ మూత్రం ఉత్పత్తి అవుతుంది, ఇది చిన్న రాళ్లను బయటకు తీయడంలో సహాయపడుతుంది,



అయితే ఇది ఇప్పటివరకు ఏ అధ్యయనంలో నిరూపించబడలేదు, అందుకే డాక్టర్ రోగికి బీర్ తాగమని సలహా ఇవ్వడు. సిఫార్సు చేయబడదు. రోగి కిడ్నీలో రాళ్ళను తొలగించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు బీర్ తాగడం ప్రారంభిస్తే, దాని పర్యవసానాలు తీవ్రంగా ఉండవచ్చు, అది వ్యసనానికి గురయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది, అయితే ఎక్కువ బీర్ తాగడం వల్ల మీ శరీరంపై ప్రతికూల ప్రభావం చూపే డీహైడ్రేషన్ కూడా వస్తుంది, మీ మూత్రపిండాలు దెబ్బతింటాయి. అయితే, మద్యం ఏ సందర్భంలోనైనా హానికరం. రెగ్యులర్ బీర్ తాగేవారిలో ఆక్సలేట్ కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. రక్తాన్ని శుద్ధి చేయడం, మూత్రాన్ని వడపోత చేయడం, తద్వారా వ్యర్థాలను బయటకు నెట్టివేయడం కిడ్నీల పని, అయితే ఆహారంలో క్యాల్షియం, పొటాషియం, మినరల్స్ అధికంగా ఉండటం వల్ల కిడ్నీల నుంచి వ్యర్థ పదార్థాలు పూర్తిగా తొలగిపోవు. తరువాత, ఈ వ్యర్థ పదార్థాలు క్రమంగా పేరుకుపోతాయి మరియు రాళ్ల రూపాన్ని తీసుకుంటాయి, దీనిని వైద్య భాషలో కిడ్నీ స్టోన్ అంటారు.

## వెల్లుల్లి పరిమితి దాటి తింటే అనారోగ్య సమస్యలు తప్పవు



వెల్లుల్లిని ఆయుర్వేదం ప్రకారం సర్వ రోగ నివారిణిగా పిలుస్తారు. ముఖ్యంగా వెల్లుల్లి లేకుండా ఏ భారతీయ వంటకం ఉండదంటే అతిశయోక్తి కానేకాదు. వెల్లుల్లి కేవలం రుచి కోసమే కాకుండా..ఆరోగ్యపరంగా కూడా చాలా లాభదాయకం. ప్రతి భారతీయుని కిచెన్‌లో తప్పకుండా లభించే పదార్థం వెల్లుల్లి, సాధారణంగా వెల్లుల్లిని తాలింపు కోసం లేదా వంటల రుచి కోసం ఉపయోగిస్తుంటారు. అయితే అంతకుమించిన ఆరోగ్య ప్రయోజనాలు వెల్లుల్లిలో దాగున్నాయి. అందుకే తల్లి చేసే మేలు వెల్లుల్లి కూడా చేయదంటారు. కానీ వెల్లుల్లిని మోతాదుకు మించి తినకూడదంటారు. పరిమితి దాటితే వెల్లుల్లితో అనర్థాలే ఎక్కువ. ఆ వివరాలు మీ కోసం..వెల్లుల్లిని ఆయుర్వేద శాస్త్రంలో ఆరోగ్య ఖజానాగా పిలుస్తారు. ఎందుకంటే వెల్లుల్లిలోని పోషక పదార్థాలు చాలా ఎక్కువ. ఇందులో విటమిన్ బి1, కాల్షియం, కాపర్, పొటాషియం, ఫాస్పరస్, ఐరన్ వంటి న్యూట్రియంట్లు ఉన్నాయి. అయితే మోతాదు దాటకూడదు. వెల్లుల్లి మోతాదు దాటి తినడం వల్ల ఛాతీలో మంట సమస్య ఏర్పడుతుంది. దీనికి కారణం వెల్లుల్లిలో ఎసిడిక్ కాంపౌండ్ ఎక్కువగా ఉండటం. ఈ మంట చాలా సందర్భాల్లో భరించలేకుండా ఉంటుంది. వెల్లుల్లితో రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. అందుకే లో బీపీ రోగులు వెల్లుల్లి తీసుకోకూడదు. వెల్లుల్లి అతిగా తీసుకుంటే హైపర్ టెన్షన్ సమస్య ఏర్పడవచ్చు. శరీరంలో విపరీతమైన అలసట ఉంటుంది. వెల్లుల్లి స్వభావం వేడి చేసేది కావడంతో వేసవిలో వెల్లుల్లికి దూరంగా ఉండాలి. చలి సంబంధిత సమస్యలున్నప్పుడు వెల్లుల్లి తినడం చాలామందికి అలవాటు. ఆరోగ్యానికి ఎంతమంచిదైనా సరే రోజుకు 1-2 రెమ్మలకు మించి తినకూడదు. అదే పనిగా వెల్లుల్లి తింటే నోటి దుర్వాసన కూడా వస్తుంది.

# సర్పంచ్ అనుముల సంధ్యారాణి అధ్యక్షన జరిగిన ప్రజా పాలన గ్రామసభ





**మన దునియా, వాజేడు, జూన్ 10**

తేదీ 10/06 /2026 గ్రామపంచాయతీ కార్యాలయం చెంద్రుపట్ల లో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం నాడు సర్పంచ్ అనుముల సంధ్యారాణి అధ్యక్షులు 99 రోజుల ప్రజాపాలన గ్రామ సభ అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించబడింది కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అధికారి ఎంఈఓ వెంకటేశ్వర్లు విచ్చేసినారు. ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన సర్పంచ్ సెక్రటరీ శృతి గ్రామంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకొని వాటిని పరిష్కరించే అందుకే ఈ గ్రామ సభలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు వీటి అన్నింటిపై ప్రత్యేక దృష్టి అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ గ్రామ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఆమె అన్నారు ప్రజలు కూడా తమ సమస్యల నిర్భయంగా సభ దృష్టికి తీసుకు రాగలరని అన్నారు .గ్రామ సభలు ప్రజలు లేవనెత్తిన సమస్యలు పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని అలాగే కొత్త గా నిర్మాణంలో ఉన్న గ్రామపంచాయతీ భవనాన్ని త్వరగా పూర్తి చేయడానికి కలెక్టర్ గారికి నివేదిక ఇస్తామని తెలిపారు .అదేవిధంగా గ్రామసభలు కరెంటు జేఎల్ఎం రమేష్ మాట్లాడుతూ ఎస్ టి వారికి మీటరు ఉచితంగా ఇస్తామని వారికి కరెంటు లైన్ ఉచితంగా వేస్తామని అన్నారు వర్షాకాలం వచ్చే సీజన్ కావడంతో ఎవరైనా రైతులు గాని వేరే మరి ఎవరైనా గాని మాకు ఇన్ఫర్మేషన్ లేకుండా కరెంటు ని ముట్టుకోవడం కరెంటు పూల దగ్గరికి పోవడం చేయరాదని ఆయన అన్నారు అలాగే గ్రామపంచాయతీ సెక్రటరీ శృతి మాట్లాడుతూ వచ్చేది వర్షాకాలం సీజన్ కాబట్టి రోడ్లపై గాని సైడ్ డ్రైనేజీలో గాని మురికి నీళ్లు నిలవకుండా ఉంటామని అదేవిధంగా ఎవరి ఇళ్లలో వారు తడి చెత్త పొడి చెత్త జాగ్రత్తగా వేరు చేసి మన గ్రామపంచాయతీ ట్ర క్టరు వచ్చినప్పుడు వారికి అప్పజెప్పాలని ఆరుబయట రోడ్లమీద పడవేయకూడదని దాని ద్వారా మనకి దోమలు వ్యాప్తి చెంది డెంగ్యూ మరియు మలేరియా టైఫాయిడ్ జ్వరాలు వచ్చే అవకాశం ఉందని మన శుభ్రత మనం కాపాడుకోవాలని దానికి తోడు ప్రభుత్వం మనకు సహకరిస్తుందని మనం బాధ్యత రైతంగా వహించకుండా జాగ్రత్త తీసుకోవాలని ఆమె అన్నారు 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ గారు మాట్లాడుతూ అరేవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఎస్సై గారు మాట్లాడుతూ రోడ్ పై వాహనంలో వెళ్లేటప్పుడు మందు త్రాగుతూ గాని సెల్ఫోన్ గాని మాట్లాడు మరియు గంజాయి సేవించి గాని డ్రైవింగ్ చేయరాదని ఆయన అన్నారు అతి ముఖ్యంగా యుక్త వయసు పిల్లలు వారి బాధ్యతను తల్లిదండ్రులు చాలా జాగ్రత్త వహించాలని ఆడపిల్లలు మరియు యుక్తవయసున్న అబ్బాయిలు చాలా తప్పుదారి పోయే పరిస్థితులు ఎక్కువ ఉన్నాయని తల్లిదండ్రులు తమ పిల్లలు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏం చేస్తున్నారు వాళ్ళు ఎక్కడికి వెళ్తున్నారు అనేది అబ్జర్వేషన్ చేసుకోవాలని ముఖ్యంగా చూసుకోవాల్సిన బాధ్యత ఉందని వారు అన్నారు డ్రైవింగ్ విషయంలో హెల్మెట్ లేకుండా అర కిలోమీటర్ కూడా ప్రయాణం చేయకూడదని దాని వలన బ్రెయిన్ డెడ్ అయి కోమాలకు పోయే పరిస్థితి ఏర్పడుతుందని మరియు బ్రెయిన్ మనిషిలో అతి ముఖ్యమైన భాగం కాబట్టి దానికి అత్యంత జాగ్రత్త వహించి డ్రైవింగ్ చేసేటప్పుడు ఎలిమెంట్ ధరించాలని అది మన విధిగా బాధ్యతగా తీసుకోవాలని ఆయన పదేపదే గుర్తు చేశారు వీరిలో ఎక్కువ భాగం పిల్లలు టెన్త్ ఇంటర్ పిల్లలు తప్పు త్రోవ పట్టకుండా తల్లిదండ్రులు వారిని జాగ్రత్త వహించాలని అన్నారు




# సెలబ్రిటీల మెరుపు మీ సొంతం.. గ్లోయింగ్ స్కిన్ కోసం కొన్ని చిట్కాలు

సెలబ్రిటీలలా మెరిసిపోయే చర్మ సౌందర్యం పొందాలని చాలామంది మహిళలు కోరుకుంటారు. అయితే అది కేవలం కొందరికే సాధ్యమని అనుకుంటే పొరపాటే. సరైన జాగ్రత్తలు, కాస్త సమయం కేటాయిస్తే ఎవరైనా సరే సహజమైన, ఆరోగ్యకరమైన గ్లోయింగ్ స్కిన్ పొందవచ్చని సౌందర్య నిపుణులు చెబుతున్నారు. డెర్మటాలజిస్టులు, మేకప్ ఆర్టిస్టులు మెరిసే చర్మం కోసం పాటించాల్సిన కొన్ని ముఖ్యమైన చిట్కాలను పంచుకున్నారు. ఆరోగ్యకరమైన చర్మం కోసం ఒక్కటే మంత్రం అంటూ ఏదీ లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మంచి ఆహారం, తగినంత నిద్ర, ఒత్తిడిని తగ్గించుకోవడం, సరైన స్కిన్‌కేర్ రొటీన్ పాటించడం వంటివి చాలా అవసరం. ముఖ్యంగా కొన్ని అలవాట్లను దినచర్యలో భాగం చేసుకోవడం ద్వారా చర్మంలో స్పష్టమైన మార్పు చూడవచ్చని వారు వివరిస్తున్నారు.

**నిపుణులు సూచిస్తున్న కొన్ని ముఖ్యమైన చిట్కాలు:**

ఎస్పీఎఫ్ తప్పనిసరి: చర్మానికి 90% నష్టం సూర్యరశ్మి వల్లే కలుగుతుంది. అందుకే వాతావరణంతో సంబంధం లేకుండా ప్రతిరోజూ బ్రాడ్ స్పెక్ట్రమ్ ఎస్పీఎఫ్ (ప్రాఖీ) 50 ఉన్న సన్‌స్క్రీన్ వాడటం తప్పనిసరి. ఇంట్లో ఉన్నప్పుడు కూడా కిటికీల నుంచి వచ్చే యూవీఏ కిరణాల నుంచి ఇది రక్షణ కల్పిస్తుంది. అసలు ఎస్పీఎఫ్ (ప్రాఖీ) అంటే సన్ ప్రొటెక్షన్ ఫ్యాక్టర్. ఇది సూర్యుడి నుంచి వెలువడే హానికరమైన యూవీబీ కిరణాల నుంచి మన చర్మానికి ఎంత రక్షణ లభిస్తుందో సూచిస్తుంది. ఉదాహరణకు, ఎస్పీఎఫ్ 50 రాసుకుంటే, సాధారణం కంటే 50 రెట్లు ఎక్కువ సమయం చర్మం సురక్షితంగా ఉంటుందని అర్థం. తేమ (మాయిశ్చర్) కీలకం: చర్మం పొడిబారినట్లు అనిపిస్తే, హైల్యూరోనిక్ యాసిడ్ ఉన్న సీరమ్ లేదా మాయిశ్చరైజర్ వాడాలి. ఇది నీటిని ఆకర్షించి చర్మాన్ని లోపలి నుంచి తేమగా, కాంతివంతంగా మారుస్తుంది. ఆహారం, వ్యాయామం: ఆహారంలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే కూరగాయలు, పండ్లు చేర్చుకోవాలి. అలాగే, రోజూ చేసే వ్యాయామం రక్త ప్రసరణను మెరుగుపరిచి చర్మానికి సహజమైన నిగారింపును ఇస్తుంది. మద్యపానానికి దూరంగా ఉండటం వల్ల చర్మం డీహైడ్రేట్ కాకుండా ఉంటుంది. యాక్టివ్ ఇంగ్రీడియంట్స్: చర్మం నిస్తేజంగా, డల్‌గా కనిపిస్తే రెటినాల్ (విటమిన్ ఎ) వాడకం మేలు చేస్తుంది. ఇది కొత్త కణాల ఉత్పత్తిని ప్రోత్సహించి చర్మాన్ని తాజాగా మారుస్తుంది. అయితే, దీనిని నిపుణుల సలహా మేరకు తక్కువ మోతాదుతో ప్రారంభించాలి. ఈ చిట్కాలతో పాటు తగినంత నిద్ర, ఒత్తిడిని జయించడం వంటివి పాటిస్తే చర్మం సహజంగానే ఆరోగ్యంగా, కాంతివంతంగా మారుతుందని నిపుణులు భరోసా ఇస్తున్నారు.



# కోహ్లీ, రోహిత్ భవిష్యత్తుపై సస్పెన్స్.. గంభీర్‌ను కాదని బీసీసీఐ పెద్దల దగ్గరకు సీనియర్లు?



**వన్డే ప్రపంచకప్ భవిష్యత్తుపై స్పష్టత కోసం యత్నం**

**రోహిత్, కోహ్లీల వన్డే లైనప్‌పై సస్పెన్స్**

**వన్డే ప్రణాళికలపై ఇంకా దృష్టిపెట్టని గంభీర్**

**డ్రెస్సింగ్ రూమ్‌లో గిల్ పట్టు సాధించాల్సి ఉంది**

**వన్డే ప్రపంచకప్‌కు ఇంకా 16 నెలలే**

భారత క్రికెట్ జట్టులో అంతర్గతంగా పెను మార్పులు చోటుచేసుకుంటున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది జరగబోయే వన్డే ప్రపంచకప్ కోసం టీమిండియా సన్నాహాలు ఆఫ్ఘనిస్థాన్‌తో వన్డే సిరీస్ ద్వారా ప్రారంభం కానున్న వేళ జట్టులో తీవ్రమైన గందరగోళం నెలకొన్నట్లు సమాచారం. టెస్టులు, టీ20 ఫార్మాట్లలో తిరుగులేని ఆధిపత్యం చలాయిస్తున్న హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్.. వన్డేల విషయంలో మాత్రం ఇంకా పట్టు సాధించలేకపోతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఈ క్రమంలోనే జట్టులోని కొందరు 'సీనియర్ ఆటగాళ్లు' కోచ్ గంభీర్‌ను, సెలక్షన్ కమిటీ చీఫ్ అజిత్ అగార్కర్‌ను పక్కనబెట్టి.. తమ వన్డే భవిష్యత్తుపై నేరుగా బీసీసీఐ అగ్రనేతలను ఆశ్రయించినట్లు తెలుస్తోంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇప్పటికే అంతర్జాతీయ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే 2027 వన్డే ప్రపంచకప్‌లో వీరిద్దరూ ఆడతారా లేదా? అనే దానిపై కొంతకాలంగా సస్పెన్స్ కొనసాగుతోంది. గంభీర్ కోచింగ్ శైలి, సెలక్టర్ల కఠినమైన డిమాండ్ల వల్లే సీనియర్లు ఈ పరిస్థితిని ఎదుర్కొంటున్నారనే ప్రచారం జరుగుతోంది. ఐపీఎల్ 2026 సీజన్ సందర్భంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున ఆడిన కోహ్లీ.. "తాను మళ్లీ నిరూపించుకోవాల్సిన అవసరం లేని స్థితిలో ఉన్నాను" అంటూ పరోక్షంగా తన అసంతృప్తిని వెల్లడించారు. మరోవైపు రోహిత్ శర్మ బ్యాటింగ్ శైలిలోనూ ఇప్పుడు మార్పు కనిపిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం గౌతమ్ గంభీర్ నేతృత్వంలోని టీమ్ మేనేజ్‌మెంట్‌కు, సీనియర్ ఆటగాళ్లకు మధ్య పూర్తిస్థాయిలో అవగాహన కుదరలేదని 'టైమ్స్ ఆఫ్ ఇండియా' నివేదిక పేర్కొంది. "రోహిత్, కోహ్లీ లాంటి దిగ్గజాలు జట్టులో ఉన్నప్పటికీ.. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ డ్రెస్సింగ్ రూమ్‌లో తన పట్టును నిరూపించుకోవాల్సి ఉంటుంది. గంభీర్ మిగతా రెండు ఫార్మాట్లలో శ్రద్ధ పెట్టినంతగా వన్డే ప్రణాళికల్లో ఇంకా దృష్టి సారించలేదు" అని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. అయితే వన్డే ప్రపంచకప్‌నకు కేవలం 16 నెలల సమయం మాత్రమే ఉన్నందున.. గంభీర్, గిల్ కలిసి త్వరలోనే డ్రెస్సింగ్ రూమ్‌లో తమ ఆలోచనలను స్పష్టంగా పంచుకోవాల్సి ఉంటుంది. దశాబ్ద కాలంగా దేశానికి సేవ చేసిన సీనియర్ ఆటగాళ్లకు.. జట్టు యాజమాన్యం వారి నుంచి ఏం ఆశిస్తోంది? ప్రపంచకప్ రోడ్ మ్యాప్ ఏంటి? అనే విషయాలను సూటిగా కమ్యూనికేట్ చేయాల్సిన అవసరం ఉంది. ఈ ఏడాది నవంబర్ నాటికి విరాట్ కోహ్లీకి 38 ఏళ్లు, రోహిత్ శర్మకు 39 ఏళ్లు నిండనున్నాయి. వయసు రీత్యా వారి భవిష్యత్తుపై వస్తున్న ప్రశ్నలను గంభీర్, గిల్ బీసీసీఐ పెద్దలు ఎలా హ్యాండిల్ చేస్తారనే దానిపైనే రాబోయే వరల్డ్ కప్‌లో భారత విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి.

# మరో రెండు రోజుల్లో ఫిఫా వరల్డ్ కప్ సందడి.. భారత్‌లో ఎక్కడ చూడొచ్చంటే?

**ఈ నెల 12 నుంచి ఫుట్‌బాల్ ప్రపంచకప్ 2026 ప్రారంభం**

**చరిత్రలో తొలిసారిగా 48 జట్లతో వరల్డ్‌కప్ టోర్నీ**

**అమెరికా, మెక్సికో, కెనడా సంయుక్త ఆతిథ్యం**

**కొత్తగా 'రౌండ్ ఆఫ్ 32'తో మారిన ఫార్మాట్**

**భారత్‌లో టీవీ, ఓటీటీ ప్రసార వివరాలు విడుదల**

ఫుట్‌బాల్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అతిపెద్ద క్రీడా పండుగ, ఫిఫా ప్రపంచకప్ 2026కు రంగం సిద్ధమైంది. భారత కాలమానం ప్రకారం జూన్ 12 నుంచి ఈ మెగా టోర్నమెంట్ ప్రారంభం కానుంది. ఈసారి చరిత్రలో తొలిసారిగా 48 జట్లు టైటిల్ కోసం పోటీ పడుతుండటం విశేషం. అమెరికా, మెక్సికో, కెనడా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న ఈ ప్రపంచకప్‌లో మొత్తం 104 మ్యాచ్‌లు జరగనున్నాయి.

కొత్త ఫార్మాట్‌తో మరింత ఆసక్తి

ఈసారి టోర్నమెంట్ ఫార్మాట్‌లో కీలక మార్పులు చేశారు. గతంలో ఉన్న 8 గ్రూపుల స్థానంలో ఇప్పుడు 12 గ్రూపులను ప్రవేశపెట్టారు. ప్రతి గ్రూపులో నాలుగు జట్లు ఉంటాయి. గ్రూపులోని ప్రతీ జట్టు నుంచి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లతో పాటు, మూడో స్థానంలో నిలిచిన ఉత్తమ 8 జట్లు నాకౌట్ దశకు అర్హత సాధిస్తాయి. దీంతో సంప్రదాయ 'రౌండ్ ఆఫ్ 16'కు ముందు కొత్తగా 'రౌండ్ ఆఫ్ 32' దశను కూడా చూడబోతున్నాం. ఈ మార్పుల వల్ల టోర్నమెంట్ మరింత ఆసక్తికరంగా మారింది.

భారత అభిమానుల కోసం ప్రసార వివరాలు

ఈ మెగా టోర్నమెంట్‌లో భారత్ పాల్గొననప్పటికీ, దేశవ్యాప్తంగా ఫుట్‌బాల్ అభిమానుల్లో తీవ్రమైన ఆసక్తి నెలకొంది. తమ అభిమాన ఫుట్‌బాల్ స్టార్లు ప్రపంచ వేదికపై తలపడటాన్ని చూసేందుకు ఉత్సాహంగా ఉన్నారు. అయితే, టోర్నమెంట్ ప్రసారాలపై ఇప్పటివరకు నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది. భారత ప్రేక్షకులు కూడా మ్యాచ్‌లను ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

టీవీలో ఎక్కడ చూడాలి?

భారతదేశంలో ఫిఫా ప్రపంచకప్ 2026 మ్యాచ్‌లను కొత్తగా ప్రారంభించిన 'యునైట్8 స్పోర్ట్స్' నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. మొత్తం నాలుగు ఛానెళ్లలో మ్యాచ్‌లు అందుబాటులో ఉంటాయి. హిందీ కామెంటరీ కోసం 'యునైట్8 స్పోర్ట్స్ 1', 'యునైట్8 స్పోర్ట్స్ 1 హెచ్‌డీ' ఛానెళ్లను చూడవచ్చు. అదేవిధంగా ఇంగ్లీష్ కామెంటరీ కోసం 'యునైట్8 స్పోర్ట్స్ 2', 'యునైట్8 స్పోర్ట్స్ 2 హెచ్‌డీ' ఛానెళ్లు కేటాయించారు.

లైవ్ స్ట్రీమింగ్ ఎక్కడ?

ఇక డిజిటల్ వీక్షకుల కోసం, మ్యాచ్‌ల లైవ్ స్ట్రీమింగ్‌ను 'జీ5' (వవ5) యాప్‌లో అందిస్తున్నారు. ఫుట్‌బాల్ అభిమానులు తమ మొబైల్, ల్యాప్‌టాప్ లేదా స్మార్ట్ టీవీలలో జీ5 యాప్ ద్వారా మ్యాచ్‌లను ప్రత్యక్షంగా వీక్షించవచ్చు.




# కౌంటీ క్రికెట్‌లోకి భారత యువ సంచలనం

**ఇంగ్లీష్ కౌంటీ జట్టు వార్విక్‌షైర్‌తో ఒప్పందం కుదుర్చుకున్న మానవ్ సుతార్**

**ఇటీవల అఫ్ఘానిస్థాన్‌పై టెస్టు అరంగేట్రంలోనే అద్భుతంగా రాణించిన యువ స్పిన్నర్**

**రెండు కౌంటీ ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌లకు అందుబాటులో ఉండనున్న సుతార్**

**సుతార్ రాకతో తమ బౌలింగ్ విభాగానికి కొత్త బలం చేకూరుతుందని వార్విక్‌షైర్ ఆశాభావం**



ఇంగ్లండ్ పిచ్‌లపై అనుభవం సంపాదించేందుకు ఇదో మంచి అవకాశమని సుతార్ వెల్లడిభారత క్రికెట్ యువ సంచలనం, లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ మానవ్ సుతార్ కౌంటీ క్రికెట్‌లో అడుగుపెట్టబోతున్నాడు. ఇటీవల అఫ్ఘానిస్థాన్‌తో జరిగిన టెస్టులో అరంగేట్రం చేసి అద్భుత ప్రదర్శన కనబరిచిన ఈ 23 ఏళ్ల ఆటగాడు, వార్విక్‌షైర్ కౌంటీ క్లబ్‌తో స్వల్పకాలిక ఒప్పందం కుదుర్చుకున్నాడు. రోథెసే కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా జరగనున్న రెండు మ్యాచ్‌లకు అతను అందుబాటులో ఉండనున్నాడు. అఫ్ఘానిస్థాన్‌తో జరిగిన టెస్టు మ్యాచ్‌లో సుతార్ అద్భుత ప్రతిభ చాటాడు. తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 33 పరుగులిచ్చి 6 వికెట్లు పడగొట్టి, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ అద్భుత ప్రదర్శనకు గాను అతడు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును అందుకున్నాడు. ఈ మ్యాచ్‌లో భారత జట్టు 300 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. తాజా ఒప్పందం ప్రకారం, యార్క్‌షైర్ (జూన్ 12–15), సోమర్‌సెట్‌తో (జూన్ 19–22) జట్లతో జరగబోయే మ్యాచ్‌లలో సుతార్ వార్విక్‌షైర్ తరఫున బరిలోకి దిగనున్నాడు. "మానవ్ సుతార్‌తో ఒప్పందం కుదుర్చుకోవడం ఆనందంగా ఉంది. అతని రాక మా బౌలింగ్ విభాగానికి కొత్త బలాన్ని చేకూరుస్తుంది" అని వార్విక్‌షైర్ క్లబ్ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ అవకాశంపై సుతార్ స్పందిస్తూ, వార్విక్‌షైర్ వంటి ప్రతిష్టాత్మక జట్టులో చేరడం ఎంతో ఉత్సాహాన్నిస్తోందని పేర్కొన్నాడు. రాజస్థాన్‌కు చెందిన సుతార్, తన ఫస్ట్–క్లాస్ కెరీర్‌లో ఇప్పటివరకు 29 మ్యాచ్‌ల్లో 129 వికెట్లు పడగొట్టాడు. లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌లోనూ సత్తా చాటే ఈ ఆటగాడు 950కి పైగా పరుగులు సాధించాడు. ఇంగ్లండ్ పిచ్‌లపై లభించిన ఈ అవకాశం, అతని భవిష్యత్ అంతర్జాతీయ కెరీర్‌కు ఎంతగానో దోహదపడుతుందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# నైట్ క్లబ్ వివాదం.. స్టోక్స్, అట్కిన్సన్‌పై ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు వేటు

**నైట్‌క్లబ్ ఘటనపై కొనసాగుతున్న విచారణ**

**కర్ఫ్యూ ఉల్లంఘన ఆరోపణలు**

**రెండో టెస్టుకు దూరం చేసిన ఈసీబీ**

**జో రూట్‌కు కెప్టెన్సీ**

**ఆర్చర్, జోర్డాన్ కాక్స్ అవకాశం**

న్యూజిలాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో ఇంగ్లాండ్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. జట్టు కెప్టెన్ బెన్ స్టోక్స్, స్టార్ పేసర్ అట్కిన్సన్‌లను రెండో టెస్టు నుంచి తప్పించినట్లు ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) ప్రకటించింది. లండన్‌లోని లార్డ్స్ మైదానంలో తొలి టెస్టులో విజయం సాధించిన తర్వాత స్టోక్స్, అట్కిన్సన్ జట్టు సభ్యులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఇద్దరూ ఓ నైట్‌క్లబ్‌కు వెళ్లారు. అక్కడ జరిగిన ఘటన ఇప్పుడు పెద్ద వివాదంగా మారింది. నివేదికల ప్రకారం ఇంగ్లాండ్ జట్టుకు అర్ధరాత్రి తర్వాత బయట తిరగొద్దనే నిబంధన అమల్లో ఉంది. అయితే స్టోక్స్, అట్కిన్సన్ ఆ నిబంధనను ఉల్లంఘించి నైట్‌క్లబ్‌లో ఉన్నట్లు గుర్తించారు. అక్కడ ఓ రగ్బీ ఆటగాడితో వాగ్వాదం జరిగినట్లు కూడా వార్తలు వచ్చాయి. ఈ ఘటనపై ఈసీబీతో పాటు స్వతంత్ర క్రికెట్ రెగ్యులేటర్ కూడా విచారణ చేపట్టింది. అయితే ఈ వ్యవహారంలో స్టోక్స్, అట్కిన్సన్ దాడికి పాల్పడినట్లు ఇప్పటివరకు ఎలాంటి ఆధారాలు బయటకు రాలేదు. వారు గొడవను ప్రారంభించలేదని కొన్ని బ్రిటిష్ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయినప్పటికీ జట్టు నిబంధనల ఉల్లంఘనపై విచారణ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో జూన్ 17 నుంచి ఓవల్‌లో ప్రారంభమయ్యే రెండో టెస్టుకు ఇద్దరినీ ఎంపిక చేయలేదు. మాజీ సారథి జో రూట్ తాత్కాలిక కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు. స్టోక్స్, అట్కిన్సన్‌ల స్థానాల్లో జోఫ్రా ఆర్చర్, జోర్డాన్ కాక్స్‌లకు అవకాశం కల్పించారు. విచారణ పూర్తయ్యే వరకు ఇద్దరి భవిష్యత్తుపై స్పష్టత వచ్చే అవకాశం లేదు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## దిగ్గజ దర్శకుడికి అధికారిక వీడ్కోలు.. తమిళనాడు ప్రభుత్వ కీలక నిర్ణయం



దిగ్గజ చలనచిత్ర దర్శకుడు భారతీరాజా అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ ప్రకటించారు. తమిళ చిత్ర పరిశ్రమకు ఆయన అందించిన అసమాన సేవలకు, ఆయన స్థాయికి గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. భారతీరాజాకు అధికార లాంఛనాలతో తుది వీడ్కోలు పలకాలంటూ తమిళ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ (టీఎఫ్ఏపీఏ) చేసిన విజ్ఞప్తికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. అంతకుముందు టీఎఫ్ఏపీఏ ముఖ్యమంత్రికి ఒక విజ్ఞప్తి చేస్తూ, తమ వ్యవస్థాపకుడైన భారతీరాజాకు ప్రభుత్వ గౌరవం కల్పించాలని కోరింది. దీనిపై వెంటనే స్పందించిన సీఎం విజయ్, ప్రభుత్వ గౌరవ వందనంతో ఆయన అంత్యక్రియలు జరుగుతాయని హామీ ఇచ్చారు. ఈ నిర్ణయం పట్ల నిర్మాతల సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా టీఎఫ్ఏపీఏ ఒక పత్రికా ప్రకటన విడుదల చేసింది. భారతీయ చలనచిత్ర రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన దార్శనికుడు భారతీరాజా అని కొనియాడింది. ఒక దర్శకుడిగా ఎన్నో అద్భుతమైన చిత్రాలను రూపొందించడమే కాకుండా, నటుడిగానూ తనదైన ముద్ర వేసి ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారని ప్రశంసించింది. కేంద్ర ప్రభుత్వం నుంచి పద్మశ్రీ (2004) పురస్కారంతో పాటు 6 జాతీయ చలనచిత్ర అవార్డులు, 6 తమిళనాడు రాష్ట్ర చలనచిత్ర అవార్డులు అందుకొని సినిమాకు గర్వకారణంగా నిలిచారని గుర్తుచేసింది. 2020లో నిర్మాతల సంక్షేమం కోసం భారతీరాజా ముందుండి 'తమిళ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్'ను స్థాపించారని, ఆయన నాయకత్వ పటిమతోనే ఈ సంఘం నేడు 400 మందికి పైగా క్రియాశీల నిర్మాతలతో బలంగా ఉందని అసోసియేషన్ తెలిపింది. నిర్మాతలు, దర్శకులు, నటీనటుల సంక్షేమం కోసం ఆయన నిరంతరం తపించారని, తమిళ సినిమా అభివృద్ధికి అంకితభావంతో పనిచేశారని కృతజ్ఞతాపూర్వకంగా స్మరించుకుంది.

నివాళులర్పించిన సీఎం విజయ్

అంతకుముందు భారతీరాజాకు సీఎం విజయ్ ఘన నివాళులర్పించారు. చెన్నైలోని దర్శకుడి నివాసానికి వెళ్లిన ముఖ్యమంత్రి, ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన గాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఆయన నాపై చెరగని ముద్ర వేశారు: భారతీరాజా మృతిపై చిరంజీవి భావోద్వేగం!

దర్శక దిగ్గజం భారతీరాజా ఈ ఉదయం అనారోగ్య సమస్యలతో కన్నుమూయడంతో సినీ పరిశ్రమ షాక్ కు గురైంది. ఆయన మృతి పట్ల సినీ లోకం ఘనంగా నివాళులర్పిస్తోంది. ఈ క్రమంలోనే, భారతీరాజా దర్శకత్వంలో నటించిన అనుభవాన్ని గుర్తుచేసుకుంటూ మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా వేదికగా అత్యంత భావోద్వేగ భరితమైన పోస్ట్ పెట్టారు. భారతీయ సినిమా ఈ రోజు ఒక గొప్ప కథకుడిని కోల్పోయింది అని చిరంజీవి ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ మట్టి సువాసనలను, మానవ సంబంధాల అందాలను, ప్రేమలోని అమాయకత్వాన్ని, సామాన్య ప్రజల భావోద్వేగాలను భారతీరాజా గారు ఎప్పటికీ నిలిచిపోయే ఒక సినిమా కవిత్వంగా మార్చారని కొనియాడారు. ఆయన చిత్రాలు కోట్లాది మంది హృదయాలను తాకడమే కాకుండా, ఎన్నో తరాల సినీ దర్శకులకు స్ఫూర్తిగా నిలిచాయని గుర్తుచేసుకున్నారు. ముఖ్యంగా భారతీరాజా గారి దర్శకత్వంలో వచ్చిన క్లాసిక్ హిట్ 'ఆరాధన' సినిమాలో 'పులిరాజు' అనే పాత్రలో నటించే అద్భుతమైన అదృష్టం తనకు దక్కిందని చిరంజీవి పేర్కొన్నారు. ఆ సినిమా సమయంలో భారతీరాజా గారు తనపై చెరగని ముద్ర వేశారని మెగాస్టార్ గుర్తుచేసుకున్నారు. ప్రతిష్ఠాత్మక పద్మశ్రీతో పాటు పలు జాతీయ అవార్డులు అందుకున్న భారతీరాజా గారు భారతీయ సినిమాకు అందించిన సహకారం వెలకట్టలేనిదని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని చిరంజీవి ప్రార్థించారు.





# రామ్ చరణ్ 'పెద్ది' వివాదంపై అదా శర్మ కామెంట్స్

**'పెద్ది' సినిమాలో జాన్వీ పాత్రపై ట్రోలింగ్**

**తాను ఆ సినిమా చూడలేదన్న అదా శర్మ**

**ప్రాజెక్టులు ఎంచుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని హితవు**

'ది కేరళ స్టోరీ'తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న అదా శర్మ త్వరలోనే 'గవర్నర్' అనే పవర్‌ఫుల్ చిత్రంతో మన ముందుకు రాబోతున్నారు. మనోజ్ బాజ్‌పేయి ప్రధాన పాత్రలో, చిన్మయ్ మాండ్లేకర్ దర్శకత్వంలో రూపొందిన ఈ పొలిటికల్ థ్రిల్లర్, 1990ల నాటి భారత ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో తెరకెక్కింది. ఆర్బీఐ గవర్నర్ దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుండి ఎలా రక్షించారనే యథార్థ సంఘటనల ఆధారంగా విపుల్ షా నిర్మించిన ఈ చిత్రం జూన్ 12న విడుదల కానుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com